పత్రికాప్రకటన కాకినాడ మార్చి 9, 2018

ఈ నెల 11వ తేదీన జిల్లాలో గల 0-5 సం.రాలు పిల్లలందరికి రెండవ విడత పోలియో చుక్కలు వేసి పోలియో వ్యాధిని తరిమి కొట్టాలని జాయింట్ కలెక్టరు ఎ.మల్లిఖార్జున వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు కలక్టరేట్ కోర్టు హాలు నుండి వైద్యాధికారులతో రెండవ విడత పల్స్ పోలియో కార్యక్రమం పై జె.సి మండల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ 11వ తేదీన పోలియో బూత్ లలోను, 12, 13వ తేదీలలో ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని చెప్పారు. జిల్లాకు 6 లక్షల పోలియో డోసులు వచ్చాయని 10వ తేదీ నాటికి ఆరోగ్య కేంద్రాలకు పంపించడం జరుగుతుందన్నారు. 11వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలియో కేంద్రాల్లో చుక్కలు వేయడం జరుగుతుందని తల్లిదండ్రులు వారి చిన్నారులకు తప్పని సరిగా ఈ చుక్కలు వేయించాలని జె.సి తెలిపారు. వైద్యాధికారులు పోలియో బూత్ లను సందర్శించాలని పోలియో చుక్కులు వేసే విధానంను పరిశీలించి అవసరమైన చోట వైద్య సేవలు అందజేయాలన్నారు. సాయంత్రం 5-30 గంటలకు పి.హెచ్.సి ల నుండి నివేదికలు పంపించాలని ఆయన చెప్పారు. 11వ తేదీన ఎమ్.పి.డి.ఓలు వైద్యాధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమంను నిర్వహించాలన్నారు. పోలియో చుక్కలు వేసే ప్రారం భపు రోజున ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని ఆయన తెలిపారు. ఆరోగ్యం బాగాలేని వారికి, దగ్గు, జ్వరం ఉన్న పిల్లలకు ఆరోగ్యం కుదుటపడ్డాక చుక్కలు వేయాలన్నారు. పోలియో చుక్కలు వేసాక ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే సరైన వైద్యం అందచేయాలని జె.సి చెప్పారు. మారుమూల, లోతట్టు, గిరిజన ప్రాంతాల్లో మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేయాలని, సంతలు, జాతరలు జరిగే ప్రాంతాల్లోను పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని వైద్యాధికారులను జె.సి ఆదేశించారు. పలకరింపు కార్యక్రమం 11 నుండి 13వ తేదీ వరకు జరగదని, 14వ తేదీ నుండి యధా విధిగా నిర్వహించాలని జె.సి వైద్యాధికారులకు సూచించారు. సబ్ సెంటర్ లోని 100 ఇళ్లను సందర్శించి 0-5 సం.రాల పిల్లలను పలకరించి టీకాలు, చుక్కలు గ్యాప్ ఉన్నా అనారోగ్యం ఏమైనా ఉన్నా ఆ వివరాలను ఎఎన్ ఎమ్ వైద్యాధికారులకు తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎం అండ్ హెచ్ఓ డా.చెంచయ్య మాట్లాడుతూ 3782 పోలియో బూత్ లు ఏర్పాటు చేసామన్నారు. 140 మొబైల్ టీమ్స్ 384 సూపర్వైజర్స్ నియమించామని, 0-5 సం.రాల పిల్లలు 4,96,272 మంది ఉన్నారన్నారు. వీరికి 6 లక్షల పోలియో డోసులు సిద్దం చేశామని డిఎం అండ్ హెచ్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో 15128 మంది వైద్యాధికారులు, సూపర్వైజర్స్, ఎఎన్ఎమ్ లు, ఆశాలు, అంగన్ వాడీలు నియమించామని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎడిఎమ్ అండ్ హెచ్ఓ ఎం.పవన్ కుమార్, ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డా.మల్లిక్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)